MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 26 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అవినీతి అక్రమాలలో శివస్వరూపం..!!

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి -మాజీ ఎంపిపి అనంత రాజు గౌడ్.
- పాఠశాలలో పరిశుభ్రత కరువు, టాయిలెట్స్ లేక ఇబ్బందులు.
- మధ్యాహ్న భోజన బియ్యం పక్కదారి.. గతంలో కూడా ఇదే తంతు..!?
- లెక్కలేని నలభై లక్షలు..సిపీఎస్ ఇంట్రెస్ట్ నాలుగు లక్షలకు పంగ నామాలు.?!
- కంప్యూటర్ ఆపరేటర్ కి కంప్యూటరే అమ్మిన మేధావి.!?
- పాత సమాన్ లు అమ్మకానికి ప్లాన్.. విలేకరుల అటాక్ తో వెనకడుగు..!?
- ఇప్పటికి ఇవ్వని 90 వేల స్కావెంజర్ వేతనాలు.
- పని చెయ్యని ఒకేషనల్ ట్రైనర్ అన్వేష్ కి రెగ్యులర్ వేతనాలు!?
- అమ్మ ఆదర్శ పాఠశాలతో పదకొండు లక్షలకు బోడిగుండు.. ఎక్కడా కూడా కనిపించని అభివృద్ధి పనులు..!?
- ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులా.. ఉన్నత స్థాయి అండ ఉందని కొసెక్కిరి కూతలా..!?
- ప్రిన్సిపాల్ స్టడీ సర్టిఫికెట్ లపై అనేక అనుమానాలు.. మరలా పరిశీలించాలని వినతి..!?

2లో



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** అవినీతి అక్రమాలకు అడ్డాగా మారింది మర్రిగూడ మోడల్ స్కూల్ వాలకం. ప్రభుత్వం నుండి అభివృద్ధి నిధులు ఎన్ని వచ్చినా, కోతుల మలాలతో నిండిన నీరే కనపడుతుంది తప్ప, అభివృద్ధి పనులు జరగలేదని తెలుస్తుంది. టాయిలెట్స్ కోసం చిన్నారులు అవస్థలు పడుతున్న తీరు, పాఠశాలలో ఇబ్బంది మారింది. పాఠశాల అభివృద్ధికి కరువై, అవినీతికి లోనవుతుందని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.! ఈ నేపథ్యంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్, డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష తెలంగాణ ఇ. నవీన్ నికోలస్ ఐపీఎస్కు శుక్రవారం ఫిర్యాదు







## ఆలయ కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో అమ్మవారి మందిరాన్ని రెవెన్యూ అధికారుల కూల్చివేతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ అమ్మవారి గుడిని కూల్చివేతపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఆలయ కూల్చివేతలో పాల్గొన్న అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని, అదే స్థలంలో ఆలయ పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని, హిందువుల మనోభావాలతో ఆడుకుంటే గుణపాఠం తప్పదని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ ఆర్గనైజేషన్ తరఫున హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సాయి, స్వామి, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మున్సిపల్ పరిధిలోని ఒక హోటల్‌లో ఇటీవల మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. కిచెన్‌లో అపరిశుభ్రంతో పాటు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్నరన్న ఆరోపణలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు. అయితే హోటల్‌ను సీజ్ చేయవద్దని రాజేంద్రనగర్ సర్కిల్ 11, డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌ను కోరగా రూ. 5లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం శుక్రవారం రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. అతడిపై కేసు నమోదు చేసి జ్యూడిషియల్ కస్టడీకి పంపించామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# అవినీతి అక్రమాలలో శివస్వరూపం..!!

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాల గురించి, జరిగిన అవినీతి అక్రమాల గురించి పేర్కొన్నారు. మర్రిగూడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి చేసిన అవినీతి చిట్టాను, రాజు గౌడ్ అధికారికి సమర్పించారు. ఈ ఈ సందర్భంగా అనంతరాజు గౌడ్ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ నందు పరిశుభ్రత పరువైందని, టాయిలెట్స్ సుచి శుభ్రత లేకుండా పోయిందన్నారు. మధ్యాహ్నం పిల్లలకు పెట్టే సన్నబియ్యం పక్కదారి పడుతుందని, గతంలో ప్రిన్సిపాల్ పై ఇదే తంతు ఆరోపణలు వచ్చి, ఉన్నత అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. శివ స్వరూపారాణి ప్రిన్సిపల్ గా రాకముందు, స్కూల్ ఖాతాలో 40 లక్షల రూపాయలు ఉన్నాయని, వాటిని లెక్కా పత్రాలు లేకుండా భస్మం చేసిందన్నారు. నాలుగు లక్షల సిపిఎస్ ఇంట్రెస్ట్ డబ్బులకు పంగనామాలు పెట్టిందన్నారు. స్కూల్ నందు పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ సురేష్ కే, ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్ ని అమ్మిన మేధావి అన్నారు. స్కూల్ నందు పాత సామాన్లు, తదితర వస్తువులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టడంతో, స్థానిక విలేకరులు ఆ దారుణానికి అడ్డుగా నిలవడంతో, ప్రభుత్వ వస్తువులను పక్కదారి పట్టకుండా ఆపగలిగారన్నారు. 90 వేల రూపాయలు స్కావెంజర్ వేతనాలు, ఖాతాలో జమ అయినప్పటికీ వారికి వేతనాలు ఇవ్వకుండా, ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ గా పనులు చెయ్యని అన్వేష్ అనే ఓ వ్యక్తికి, జీతాల పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పదకొండు లక్షలకు బోడి గుండు కొట్టిందని, ఇప్పటివరకు అటువంటి అభివృద్ధి పనులు ఏవి కూడా జరగలేదని చెప్పుకొచ్చారు. ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతూ, తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రచ్చకెక్కుతానని అనడం పరిపాటిగా మారిందన్నారు. నన్నేమీ



చేయలేరు, ఉన్నత స్థాయి అండ నాకు కొండంత ఉందని, కొసెక్కిరి మాటలతో, అవినీతి అక్రమాలు చేస్తుందన్నారు. ప్రిన్సిపల్ శివస్వరూపారాణి చదువుపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఆమె సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు వెరిఫై చేయాలన్నారు. వెంటనే సంబంధిత అంశాలపై, పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ సొమ్మును, రికవరీ చేయాలని ఫిర్యాదులో పొందుపరిచారు. ఈ అంశాలపై స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన, అనంతరాజు గౌడును మండల ప్రజలు అభినందించారు.

**పూర్తి సమాచారంతో మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు..**

# ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అమలుచుకోవాలి

## ఓటు హక్కు-ఒక గొప్ప బాధ్యత అనే అంశంపై ఎన్నికలు నిర్వహణ

## ఘనంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎలక్షన్ డే..

**అనంతపురం, జూలై 25(క్రైమ్ మిర్రర్):** లోలూరు వద్ద హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ఘనంగా ఎలక్షన్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి విద్యార్థులలో విశిష్ట ప్రతిభ కనబరచాలని విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల బౌద్ధిక, శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము అన్ని సీఈఓ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా సీఈఓ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. విద్యను ఆనందదాయకంగా మార్చడమే మా లక్ష్యంగా ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధన విధానాన్ని రూపొందించాము. పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసే క్రీడా ,యోగ ,ధ్యానం, డిబేట్స్ ,క్విజ్ ,కవిత ,డ్రాయింగ్,వ్యాసరచనలు ,పెయింటింగ్ ,నృత్యాలు, గేయాలు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహపాఠ్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి నాయకత్వ లక్షణాలను నేర్చుకుని విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు-ఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్ తో పాఠశాలలో విద్యార్తులకు ఎన్నికలు నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి, పాఠశాల అభివృద్ధికి కట్టుబడి భవిష్యత్తు లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జీఎం రామసుబ్బారెడ్డి , ఏజీఎం శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్, అధ్యాపక అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొని ఓటు హక్కు గురించి వినియోగించుకోవడం జరిగిందన్నారు.






## పుష్పాలంకరణలో వాసవి కన్యక పరమేశ్వరి దేవి

**పెబ్బేరు జూలై 25 క్రైమ్ మిర్రర్:** పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో శ్రావణమసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు లక్ష పుష్పాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యులు, మహిళలు దాదాపు 20 రకాల పూలను తీసుకొచ్చి అటు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, ప్రధాన విగ్రహాన్ని చాలా అందంగా అలంకరించారు. శ్రీధర్ గుప్తా, కూరగాయల చిన్న రాజులు ప్రధాన విగ్రహ అలంకరణ చేశారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు కిట్లు స్వామి అమ్మవారికి మహా మంగళహారతి నీరాజనం అనంతరం తీర్థ, ప్రసాదాలను వితరణ చేశారు. ఆర్యవైశ్యులు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# జడ్పిటిసి,ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**వాజేడు, జులై 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** బిజెపి పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన త్వరలో జరిగే జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని చెరుకూరులో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బిజెపి పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, బిజెపి పార్టీ వాజేడు మండల జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికల ఇంచార్జ్(ప్రబారి) దంతులూరి రామచంద్ర రావు లు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా కుంజ ధర్మ మాట్లాడుతూ వాజేడు మండలంలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు జడ్పిటిసి, ఎంపీటీసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి కార్యకర్తలకు వివరించి ప్రజలకు తెలుపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బూత్ లెవల్ అధ్యక్షులు, శక్తి కేంద్ర అధ్యక్షులందరూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సాగి సీతరామరాజు, సొసైటి డైరెక్టర్ కుర్సం క్రిష్ణమూర్తి, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ సంద్ర సోమరాజు, కుర్సం సాయిబాబు, లొటపెటల నాగరాజు, లొడిగె ఆంజనేయులు, యాలం రాజేష్, యాలం సుబ్బయ్య, వాసం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

- హాజరైన ఎమ్మెల్యే వేముల దంపతులు
- ఆలయంలో ప్రత్యేక పూజలు ,శాకంబరీ దేవి అలంకరణలో అమ్మవారు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాలలోని కనకదుర్గ దేవాలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు, డైరెక్టర్లు వారికి ముందుగా ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వాసుదేవ శర్మ ఎమ్మెల్యే దంపతులకు సన్మానించి ఆశీర్వచనం అందించారు. అమ్మవారు శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు విచ్చేసి అమ్మవారికి వడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ... శ్రావణం మాసం ఉత్సవాలను ఘనంగా ప్రారంభించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ మారుగోని ఆంజనేయులు గౌడ్ ఇతర డైరెక్టర్లను అభినందించారు. పాలకవర్గం చురుకుగా ఆలయ కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ అధికారి అంబటి



నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, తేరటుపల్లి హనుమంతు, బొబ్బల పాండు రెడ్డి, పందిరి శ్రీనివాసులు, పందిరి రమేష్ బెల్లి సత్తయ్య, సిల్వేరు శేఖర్, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, పులైంల కోటయ్య, పంతంగి వెంకన్న, పాటి దివాకర్ రెడ్డి, జిగిని భిక్షం రెడ్డి, గురిజ జంగయ్య, దేశపాక రాజేష్, పాల శివ, కుక్కల మోహన్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** యువ చైతన్య సైకిల్ యాత్ర టీం లీడర్-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ అరికట్టాలని నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర చిట్యాల మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా సరస్వతి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు రోజురోజుకు గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ల ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకొని అనేక కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. యువత ఎక్కువగా వీటికి బానిసలుగా మారుతున్నారు. కావున ప్రభుత్వాలు వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి డ్రగ్స్ మనిషిని విచక్షతను కోల్పోయే విధంగా చేస్తుంది. ఆ మైకంలో అనేక నేరాలు చేస్తున్నారు. యువత చెడు దారి పట్టకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పెంపొందించాలన్నారు. ఆటలకు అధిక నిధులు కేటాయించాలన్నారు ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ మాఫియా నిర్మూలించాలి, నిన్న నకరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర కేతపల్లి మండలం కట్టంగూరు నార్కెట్పల్లి మండలాల మీదుగా చిట్యాల చేరుకుందన్నారు ఈ సైకిల్ యాత్ర సభ్యులు పుల్లైంల శ్రీకర్ వడ్డగాని మహేష్ గుండాల నరేష్ కట్ట లింగస్వామి గద్దపాటి సుధాకర్ రాజేష్ చంద్రశేఖర్, గోపి నాయకులు పంది నరేష్ అవిశెట్టి కిరణ్ అవనగంటి గోపీనాథ్ అరుణ్ గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో చలో వేములవాడ

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** సర్దార్ పుట్టాం పురుషోత్తంరావు పటేల్, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్రం నలుమూలల నుండి కుల బాంధవులు హైదరాబాదు నుండి శుక్రవారం బయలుదేరి వేములవాడకు మధ్యాహ్నం చేరుకొని కుల బాంధవులు అందరూ కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొని, అక్కడినుంచి శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించి అనంతరం వేములవాడ తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని పట్టణాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యవర్గాలు, కూకట్ పల్లి నియోజవర్గం నుంచి తూము మనోజ్ కుమార్, యంజాల పద్మయ్య, బొప్పిశెట్టి నర్సింగ్ రావు, జిల్లా అజిత్ రావు, గున్నాల వినోద్, తూము వివేక్, ఆకుల బాలకృష్ణ, తెల్ల హరికృష్ణ, సప్పిడి వెంకటేష్, పోలీస్ శీను, తూము శ్రీనివాస్, కుల



బాంధవులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ తూము మనోజ్ కుమార్ కార్యదర్శి గా యంజాల పద్మయ్య కార్యనిర్వక కార్యదర్శి గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన వారిద్దరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్నూరు కాపు అభ్యున్నతకు పాటుపడాలని, రాజకీయ రంగంలో మున్నూరు కాపులు ఎదిగేవిధంగా ప్రణాళికలు రూపొందించి రాజాధికార దిశగా మున్నూరు కాపులను తీసుకెళ్లాలని కోరారు.



# అంగన్వాడి కేంద్రం కి ఫ్లోర్ మ్యాట్ అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని హైస్కూల్ ఆవరణలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రం మొదటి ఈరోజు లబ్ధిదారులు 6 -3 సంవత్సరాల పిల్లవాడు రావిరాల రిషి తల్లిదండ్రులు సంగీత ఐ కేర్ అండ్ ఆర్టికల్స్ వారు ఉమా కుమార్ సంగీత మొదటి అంగన్వాడి కేంద్రానికి ఫ్లోర్ మాట్ డొనేట్ చేయడం జరిగినది ఈ మ్యాట్ ను ఎంఈఓ సైదా నాయక్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అపర్ణ ,ఆయా అరుణ ,రావిరాల శకుంతల , పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభను జయప్రదం చేయండి.

**సంస్థాన్ నారాయణపురం, జులై 25(క్రైమ్ మిర్రర్):** ఈనెల 29న వలిగొండలో జరిగే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వచ్చిన బచ్చన గొని గాలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు శుక్రవారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26 న ఏర్పడి దేశ స్వాతంత్ర పోరాటంలోనూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొని ఈ సంవత్సరం డిసెంబర్26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభ వలిగొండ మండల కేంద్రంలో జరుపుకోవడం జరుగుతున్నది ఈ మహాసభలో ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పెండింగ్ ప్రాజెక్టుల సాధన కొరకు మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుంది కనుక సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కే శ్రీనివాస్ దుబ్బాక భాస్కర్ చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, భీమనపల్లి గాలయ్య, మోగదాల సత్తయ్య,చిలువేరు అంజయ్య, గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# యువకుడి ప్రాణం ఖరీదు మూడు లక్షలు

- వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన అమాయకుడు
- అరకొర వసతులతో దవాఖానల ఏర్పాటు
- వైద్యుల అర్హతలపై కొరవడిన నిఘా
- సాక్షాత్తు పోలీసులు, పెద్దమనుషుల మధ్య ఒప్పందం
- వైద్యం వికటించి యువకుడి దుర్మరణం





**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా మారాయి ప్రైవేటు దవాఖానలు. కార్పొరేట్ లుక్‌తో ఏర్పాటవుతున్న దవాఖానాలు.. వసతులు, సౌకర్యాలు, అనుభవలేమి సిబ్బంది వైద్యం చేస్తూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో స్థానిక రాఘవేంద్ర ఆసుపత్రి వైద్యుడు తంగెడంచు రాఘవేంద్ర రెడ్డి వైద్యం వికటించి ఒక దళిత యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెంచుకలపాడు గ్రామానికి చెందిన గ్రానైట్ బండలు, టైల్స్ పరిచే మేస్త్రీ గా కాటెపాగ రాజు (39) పనిచేసేవాడని, భార్య రాధ తో పాటు 10 సంవత్సరాల లోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు మెడపై కణితి కారణంగా ఇబ్బంది పడుతున్న రాజు ఐదురోజుల క్రితం, స్థానికంగా ఉన్న శ్రీ రాఘవేంద్ర ఆసుపత్రి లో డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి తో వైద్యం చేయించుకున్నాడు. మరుసటి రోజు కంతిని పూర్తిగా సర్జరీ చేసి తొలగించాడు. రెండవరోజు చీము పెట్టడంతో ఆసుపత్రి కి వచ్చాడు. మళ్లీ చికిత్స చేసిన డాక్టర్ ఏమీకాదు ఇంటికి వెల్లమని చెప్పాడు. గురువారం పొలం పనికి వెళ్లిన రాజు స్పృహ కోల్పోయి పొలం లో పడిఉండటం స్థానికులు గమనించారు. ఆసుపత్రి కి తీసుకురాగా చికిత్స చేసిన వైద్యుడు తననుంచి కాదని చేతులెత్తేశాడు. వనపర్తి కి వెళ్లమని ఉచిత సలహా ఇచ్చారని కుటుంబీకులు తెలిపారు. వనపర్తి కి హుటాహుటిన రాజును తరలించారు. అక్కడ ఆసుపత్రి వారు మహబూబ్ నగర్ కు రెఫర్ చేసారని తెలిపారు. మహబూబ్ నగర్ లో ఆసుపత్రి లో టెస్టు లు చేయగా సరైన విధంగా సర్జరీ చేయకపోవడంతో తలలో నరాలు తెగి బ్లీడింగ్ అవుతుంది అని చెప్పారు. తక్షణమే నిమ్స్ ఆసుపత్రి కి వెళ్లాలని సూచించారు. అదేక్రమంలో రాజు మృతి చెందారు. మృతికి కారణమైన డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళన ఉధృతం కావటంతో యాజమాన్యం పోలీసుల సహాయం కోరింది. పోలీసులు ఆసుపత్రి కి చేరుకుని శాంతియుతంగా ఆందోళన ఉండాలని మృతుని బంధువులను హెచ్చరించారు. అనంతరం రాజకీయ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు భారీగా ఆసుపత్రికి చేరుకోవడంతో యాజమాన్యం బేరసారాలకు దిగింది. ఇదిలా ఉండగా జూలై 22వతేదీ న కాలంచెల్లిన మందులను ఇవ్వటంతోనే పరిస్థితి విషమంగా మారిందని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. అనంతరం ఎస్సైలు, రాజకీయ పెద్దల సమక్షంలో డాక్టర్ తంగెడంచు రాఘవేంద్ర రెడ్డి చాంబర్ లో చర్చలు జరిగాయి. అనంతరం 3లక్షలు నగదు వచ్చే బుధవారం యాజమాన్యం ఇచ్చేవిధంగా, 10వేలరూపాయలు అంత్యక్రియలు చేయటానికి తక్షణమే ఇస్తున్నట్లు, నాయకులు పోలీసులు ప్రకటించడంతో ఆందోళన ముగిసింది. ఇదిలా ఉంటే నిర్లక్ష్యం ఖరీదు మూడు లక్షలు అయితే ప్రాణం ఖరీదు ఎంత అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామస్తులు భార్య, ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి మూడులక్షలు తక్షణమే డిపాజిట్ చేయాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చదివింది ఎంబిబియస్ అయితే సర్జన్ లా అవతారం ఎత్తి సర్జరీలు చేయటం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి కనిపించడం లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన క్రియాశీలకంగా ఉండాలి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక విద్యా దశలోనే బలమైన బోధన జరిగితే, విద్యార్థులు ఉన్నత స్థాయిలో సైతం విజయం సాధించగలుగుతారని.. అంతేకాకుండా వారు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని, ఉపాధ్యాయులు తమ భోజనం పద్ధతుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం చారకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్నీ డిఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఇస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100% కృషి చేయాలని డిఇఓ సూచించారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో సమర్థవంతమైన బోధనా పద్ధతులను అవలంబించి, తరగతి, స్థాయిల వారిగా విద్యార్థుల అవసరాలు, ఆసక్తులను గుర్తించి, ప్రతిభకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని నూతన పద్ధతుల ద్వారా బోధనను ఆకర్షణీయంగా చేయాలని సూచించారు. ఉత్సాహవంతమైన వాతావరణం, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచే బోధన శైలి అవలంబించాలని కోరారు..అంతకుముందు సిరసనగండ్ల ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీకి చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను డిఈవో ఆదేశించారు..అనంతరం చారకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిసరాలను డిఇఓ పరిశీలించారు. రుచికరమైన భోజనాన్ని ఆరోజు వారి మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం వండాలని సూచించారు. పదో తరగతి గదిలో విద్యార్థులతో డిఇఓ మాట్లాడారు. పదో తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్తం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి విద్యార్థి అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం చేయాలని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మండల మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది

- రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** బాధిత కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున నాలుగు కుటుంబాలకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం మైసిగండి గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ శేషు, జటావత్ చందన్ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం సరికొండ గ్రామ పంచాయతీకి చెందిన నీలాల యాదయ్య బోయిన గుట్ట తండా కు చెందిన హున్ని కుటుంబాలను పరామర్శించారు. మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, నరసింహ గౌడ్, మాజీ ఎంపిటిసి సక్రి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ యాదయ్య, నాయకులు జంగయ్య, గోపాల్, శంకరయ్య, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, మల్లేష్, రాజశేఖర్, జైపాల్, పత్తి రవి, శ్రీను, గోపి, అంజి, ఈశ్వర్, భాస్కర్, శంకర్, లాలు, గోపాల్, సుబ్బు, దర్గయ్య, సాబీర్, నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యత గల ఆహారాన్ని అందించి వారి మన్ననలు పొందాలి

**కుత్బుల్లాపూర్, జూలై 25 (క్రైమ్ మిర్రర్) :** నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అందించి వారి మన్నలను పొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోగల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోనీ మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే రెస్టారెంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బుయ్యాని శివ, సంతోష్ ముదిరాజ్, సోము, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, పాల్గొన్నారు.






## లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కులను అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు....

**కుత్బుల్లాపూర్, జులై 25(క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కు చెందిన మమ్మద్ అమిరుద్దీన్, డివిజన్ వివేకానంద నగర్ కు చెందిన లక్ష్మమ్మ లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ ఈ మేరకు శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బి ఆర్ ఎస్ నాయకులు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్క్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మే నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయి, ఏసు, కుంట వేణు, చిన్న, నవీన్, శివ నాయక్, ప్రసాద్, రాధా బాయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి**



**కుత్బుల్లాపూర్, జులై 25 (క్రైమ్ మిర్రర్):** వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తరచుగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలలో నీరు ఎక్కువ కాలం నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ నిర్వహించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ , మున్సిపల్ సిబ్బంది చారి, వెంకటేష్, జగన్ , శ్రీనివాస్, నాయకులు విటల్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.
- ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ పిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ధ పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదు



**జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్ట రాజ్యాంగ వేలంపాట వేస్తానంటే ఊరుకునే ప్రసక్తేలేదని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పేద ప్రజల సౌలభ్యం తో దేవాలయాలకు, పాఠశాల కొరకు, ఆట స్థలాల కొరకు, 10% స్థలాన్ని కేటాయిస్తూ ఆనాడు ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూస్, ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి లో వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు ఇన్స్టాల్మెంట్ లో అలాట్మెంట్ చేశారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారు ఇది దారుణం అని అన్నారు. హౌసింగ్దబోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలొ అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతొ ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరుతున్నాం అన్నారు. ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ డెవలప్మెంట్ కొరకు వాడాలని, ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని, కైతలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరుతూ, పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది అట్టి దారుణం జరిగినచో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అంజి, సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్

శనివారం 26 -7-2025

# ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలను పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాసులు వేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న పలు ప్రాంతాలను శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కెపిహెచ్బి, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని, ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన, అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా



మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఎస్సీ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్, డి ఈ శంకర్, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా ఆ సమస్యను పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ఆనాడు రూపొందించిన రోడ్లు, మంచినీటి వ్యవస్థ, విద్యుత్ మొదలైన మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఆనాడు చేసిన పనులే నేడు ఉన్నాయని ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక పని కూడా చేయలేదని ఇవి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ, రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అందుకు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే దిశగా వెళ్లాలని సూచించారు.



## భూభారతి దరఖాస్తులను పారదర్శకంగా విచారణ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల తాహసిల్దారు కార్యాలయంలో సూర్యాపేట ఆర్డీవో ఆర్.వేణు మాధవరావు ఆకస్మిక తనిఖీ చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులను పారదర్శకంగా విచారణ పూర్తి చేసి నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయవలెనని ఆదేశించారు. విచారణ పూర్తి అయిన దరఖాస్తులను వెంటనే భూభారతి పోర్టల్ ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి సకాలంలో దరఖాస్తులన్నింటిని రెవెన్యూ రికార్డులతో విచారణ సక్రమంగా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తాహసిల్దారు శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తో ఆరోగ్యం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడీ టీచర్ ఇందిరా అన్నారు. మండల పరిధిలోని తాళ్ళ సింగారం ( కొత్తగూడెం)4వ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఎం.ఇందిరా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆకుకూరలు, తాజా కూరగాయలు,గుడ్లు తీసుకోవడం ద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎం. యాదమ్మ,ఎన్. సునీత, ఏఎన్ఎం ఝాన్సీ ,శాంత ఆయా లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు సైబర్ నేరస్థులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మీ ఆధార్ కార్డ్ ద్వారా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు , జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ జరిగాయని, ఈ కేసులలో అరెస్టు చేస్తామని నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలం కి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గారిని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అనంతపురం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన %ణ%. యెర్రి స్వామి, వయస్సు 35 సం,లును అరెస్ట్ చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు %జు%. లక్ష్మానాయక్ , వయస్సు 35 సం" లు మరియు కె .నారాయణ రెడ్డి, వయస్సు 49 సం" లు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు . అట్టి ముగ్గురిని అనంతపురం లో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందితులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం లో నిందుతుల్ని అరెస్టు చేసి, ఖమ్మంకి తీసువచ్చి, రిమాండ్ చేసిన సైబర్ క్రైం ఇన్- ఛార్జి డి.ఎస్పి. %ు%. లక్ష్మినారాయణ గారికి, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీ గారిని, ఎస్సైలు రంజితకుమార్, సహకరించిన ఎస్సై విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. గారు అభినందించారు.

## ఓబీసీ బిల్లును పార్లమెంట్ లో వెంటనే ఆమోదించాలి

- కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్
- న్యూఢిల్లీ లోని భాగిదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఛలో ఢిల్లీ భాగిదారీ న్యాయ సమ్మేళనం- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలతో, నాయకులతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య, ఆర్థికంగా ఓబీసీ ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని పేర్కొన్నారు. దీనికోసం రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.





## గ్రేటర్ హైదరాబాద్ నగరం పాలక సంస్థను ఎమ్మెల్యే వ్యక్తిగత ఆదేశాలకు వాడకండి

**కార్పొరేటర్ రోజాదేవి ఆగ్రహం వ్యక్తం**

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో జీహెచ్ఎంసీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్‌కు సమాచారం లేకుండా నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని, ఎమ్మెల్యే ప్రోద్బలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడమనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధమని ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్లు పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, కావున వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని, అలాగే వడ్డేపల్లి ఎన్క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు, రోడ్డు లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జోనల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## చేనేత కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ :** చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూలూరు శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న జియో ట్యాగ్ నెంబర్లకు షరతులు విధించకుండా ప్రతి కార్మికునితోపాటు ఇద్దరు అనుబంధ కార్మికులను ఎంపిక చేయాలి అని కోరారు. అంతేకాకుండా, షరతులు లేకుండా చేనేత భరోసా పథకం ద్వారా కార్మికులందరికీ రూ.24 వేల నగదును అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే, చేనేత వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్త జియో ట్యాగ్ నెంబర్లు మంజూరు చేయాలని, సహకార సంఘాలకు రూ.40 కోట్ల లోపు ఉన్న క్యాష్ క్రెడిట్ (నగదు అప్పులు) మొత్తం పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. మరోవైపు, టెస్కో (%uజుూరాజూ%) ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కొనుగోలు చేసి, వాటిని కార్మికులకు పంపిణీ చేయడం ద్వారా మాస్టర్ వీవర్స్‌కు, చిన్నచిన్న సహకార సంఘాలకు పనిని కల్పించాలన్నారు. అదేవిధంగా, సహకార సంఘాలకు త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, చెరుకు జనార్ధన్, రాపోలు నరసింహ, వనం నరసింహ పాల్గొన్నారు.



## నేడు అలయ్ బలయ్ – అతిథిలుకు మాధవరం కాంతారావు ఆహ్వానం

**కూకట్ పల్లి, జులై 25 (క్రైమ్ మిర్రర్) :** వర్గీకరణకు కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు, మనందరి ప్రియతమ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన, చేస్తున్న సేవలు గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ అవార్డు అందించిన శుభ సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు ఓల్డ్ బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానం (అలయ్-బలయ్) కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు, అనంతరం కమిటీ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇక ఈ అలయ్ భలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నారని అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారని తెలిపారు.



ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే కార్యక్రమాలు అలయ్ బలయ్ లో ఉంటాయనీ, కులం, మతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మిత్ర మండలి విజ్ఞప్తి చేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికల మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటాం

**తెలంగాణ బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు తెలిపారు. తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని



హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు కీలక పాత్ర

**పెబ్బేరు జులై 25 .క్రైమ్ మిర్రర్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో జడ్పీ హెచ్ ఎస్ స్కూల్లో. నిర్వహించిన పాఠశాల సముదాయ కార్యక్రమంలో పెబ్బేరు మండలంలో పాఠశాల విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా ఎంఈఓ .ఎస్ జయరాములు సన్మానించారు. ఎస్ జయ రాములు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు కీలకపాత్ర అని, ప్రధానోపాధ్యాయుని చొరవతో ప్రతి పాఠశాలను అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్. ప్రధానోపాధ్యాయుడు ఏ విష్ణువర్ధన్ రావు. గుమ్మడం ప్రధానోపాధ్యాయుడు నర సింహారావు. వివిధ పాఠశాల ఉపాధ్యాయులు.చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు

## కాటం గణేష్ నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే వేముల

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం కుమారుడు కాటం గణేష్ నీలిమల నిశ్చితార్థ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు పోకల దేవదాస్,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, చెరుకుపల్లి శ్రీశైలం,మల్లెబోయిన మల్లేశం బట్టు ఐలేష్ , సల్ల రాజు తదితరులున్నారు.





## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సహాయం.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా, మండలంలోని తూర్పు తండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, రమావత్ తరుణ్ నాయక్ సహాయాన్ని అందించారు. నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్ లను అందించారు. కేటీఆర్ పై ఉన్న అభిమానంతో పిల్లలకు నా వంతు సహకారాన్ని అందించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుక్కల మహేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## మర్రిగూడ డిప్యూటీ తాహసిల్దార్ గా నిర్మలాదేవి



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల డిప్యూటీ తాహసిల్దార్ గా నిర్మలాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల ప్రకారం చండూర్ మండలం నుండి మర్రిగూడకు ఆమె బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన చంద్రశేఖర్ చండూర్ కు బదిలీ అయ్యారు.

## ఇబ్రహీంపట్నం సిపిఐ మండల కార్యదర్శిగా కావలి సురేష్.

**ఇబ్రహీంపట్నం(క్రైమ్ మిర్రర్)::** సిపిఐ పార్టీ మండల నూతన కార్యదర్శిగా కావలి సురేష్ ని పార్టీ మండల మహా సభలో ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఎన్ఆర్ గార్డెన్ లో, సిపిఐ పార్టీ 11వ మండల మహాసభలు శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు జరిగిన నూతన మండల కమిటీ ఎన్నికలో మండల కార్యదర్శిగా కావలి సురేష్ ని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉన్నదని, కమ్యూనిస్ట్ లు నిరంతరం పేద ప్రజలకోసం అహర్నిశలు పోరాడతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం కమ్యూనిస్ట్ లు చేసిన పోరాటం మర్వలేనిదన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో భూ పోరాటాలు చేసి నిరుపేదలకు భూములను, ఇంటి పట్టాలను పంచిన చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ పోరాటం మరువలేనిదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తు ఉన్న ప్రజల కోసం పోరాటంలో రాజీపడలేదన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ముందుగా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు, పేద వారికి భూమి, ఇంటి స్థలం కోసం సిపిఐ పార్టీ తరపున శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. రాబోయే సంస్థగత ఎన్నికల్లో సిపిఐ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు కావలి నర్సింహా, ఏఐటీయూసీ నాయకులు ఒరిగంటి యాదయ్య, సిపిఐ నాయకులు నీలమ్మ, శివరాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయాలి

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి.**


**బీజేపీ స్థానిక ఎన్నికల అభియాన్ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్**




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** వెల్గటూర్ బీజేపీ మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగురవేసేలా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బీజేపీ స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్, మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మండల పరిధిలో గల ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగే అవకాశం ఉన్నందున రిజర్వేషన్ల వారీగా గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు అంతా స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిన్నర కాలంగా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేనందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. దీనితో పల్లెల్లో పారిశుధ్యం పడకేసిందని అభివృద్ధి మందగించిందని విమర్శించారు. ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటూ అలుపెరుగని పోరాటం చేస్తుందని దానిలో కేంద్ర ప్రభుత్వ సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్ఫూర్తితో గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లి గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడాను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షించాలంటూ అదే రాజ్యాంగాన్ని చేతపట్టుకొని ఊరూరా తిరగడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట బోగస్ ఓట్లు రద్దు చేసి అసలైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ అడ్డు పడి ప్రజాస్వామ్య విలువను కాలరాయలని చూస్తోందని ఆరోపించారు. మహిళకు ఉచిత బస్ ప్రయాణంతో ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తుందని మంత్రులు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోందని అలాంటప్పుడు పురుషులకు కూడా ఉచిత బస్ ప్రయాణం, రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత కరెంట్ ఇస్తే బంగారు తెలంగాణ అయ్యే అవకాశం ఉంటుందని ఎద్దేవా చేశారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పోగుల గుండయ్య, పారువెల్లి జీవన్ రావు, దొనకొండ నరేశ్, స్థానిక నాయకులు సంగ వెంకటగిరి, మునిమడుగుల భూమేష్, జక్కుల మహేశ్, బీసవేని హరీశ్, వనపర్తి శంకరయ్య, కునారపు సతీశ్, తిరుపతి, సుమన్, చక్రపాణి, మహేశ్, రాజమౌళి, కిషన్, సతీశ్, తిరుపతి, జితేందర్, రవి, శివన్న, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు..

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎన్ రామచందర్ రావు ప్రత్యేక పూజలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావుకి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు



చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొట్టి.. ఇంటి గోడపై పడిన కారు..

హైదరాబాద్: మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శంభీపూర్‌లో కారు బీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఎగిరి పక్కనే ఉన్న ఇంటి గోడపై పడింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. శుక్రవారం ఉదయం గోడపై ఉన్న కారును చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సహాయంతో కారును కిందికి దించారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో ప్రమాదం జరిగిందని తెలిపారు.

